بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ    وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 10.07.2015 (Telugu)

**మనము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికున్ని విశ్వసించేవారమైనందున మన ప్రతి వచనము, కార్యము అల్లాహ్ తాలా ప్రీతి కొరకే అగు స్థాయికి చేరేంత విప్లవము మన స్థితులలో ఏర్పరచుకోవలసిన అవసరముంది. మనము మన ఆత్మ పరిశీలన చేసుకొనుచు జీవితమును గడిపే వారము కావలెను.రమజాన్ శుభములు సదా మనలో నిలిచియుండవలెను.**

*హజ్రత్ అమీరుల్ మామినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 10.07.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ తాలా కృపానుసారము నేడు 22వ ఉపవాసము గడిచినది లేదా 22వ ఉపవాసము నడుచుచున్నది. ఈ విధముగా మనము రమజాన్ తుది దశకంలో యున్నాము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశము మేరకు అల్లాహ్ తాలా కరుణ, క్షమాపణ దశకముల నుండి ప్రయాణించి నరకము నుండి మోక్షము కలిగించు దశకములో ప్రయాణించుచున్నాము. ఈ అవకాశము మనకు కలిగించుట అల్లాహ్ తాలా అనంత ఉపకారము. కాని అల్లాహ్ తాలాపై నమ్మకమున్న ఒక విశ్వాసి, అతని నిష్ఠాపరతను అవలంభించుటకు ప్రయత్నించును. అతని హృదయములో అల్లాహ్ తాలా భీతి నిండియున్నది. తన మోక్షమునకు అల్లాహ్ తాలా ప్రసాదించిన ఈ రోజు లేదా ఈ దశకంతోనే సంతోషపడడు. నిస్సందేహముగా ఈ రోజులు కరుణ, క్షమాపణ, నరకము నుండి మోక్షము పొందు రోజులే. కాని మనము ఈ రోజుల శుభము నుండి శుభము పొందినామా? అల్లాహ్ తాలా అతని ప్రవక్త ఆదేశములు, ఆజ్ఞలు నిబంధనల రహితమై యుండవు. వాటితో కొన్ని నిబంధనలుండును. కనుక ఈ రోజుల కరుణ నుండి శుభము పొందుటకు కూడ కొన్ని నిబంధనలు గలవు. ఈ రోజులలో అల్లాహ్ తాలా క్షమాపణ నుండి కూడ భాగము పొందుటకు కొన్ని నియమములు గలవు. నరకము నుండి మోక్షము పొందుటకు కూడ కొన్ని షరతులకు లోబడి యుండుట అనివార్యము.

మనము ఈ విషయముల నుండి శుభము పొందుటకు అల్లాహ్ తాలాను సంతోషపెట్టు, అతని శుభములకు కారకులుగా చేయు విషయములను అన్వేషించవలసిన అవసరముంది. అల్లాహ్ తాలా కరుణ గురించి పలువురు విశ్లేషకులు రెండు రకాలు తెలుపుదురు. ఒక రకము కరుణ. ఇది అల్లాహ్ తాలా తరపున ఉపకారముగా యుండును. మానవుడు దీనిని పొందుటకు ఏదేని ప్రత్యేక కృషి లేదా ప్రయత్నము చేయడు. దీని ఉదాహరణ అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను. **రహ్మతీ వసిఅత్ కుల్ల షై** (అల్ ఆరాఫ్:156) అనగా నీ కరుణ ప్రతి దానిని ఆవహించియున్నది. అల్లాహ్ తాలా ఈ కరుణ నుండి మానవులందరు భాగము పొందుచున్నారు. ఎలాంటి కర్మ చేయనిదే వారికి ఈ కరుణ నుండి భాగము లభించుచున్నది. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీని గురించి ఇట్లనిరి. కరుణ సాధరణము, విశాలమైనదని ఈ సూక్తి ద్వారా తెలియుచున్నది. ప్రకోపము అనగా న్యాయ లక్షణము ఏదేని ప్రత్యేకత తర్వాత ఏర్పడును. అనగా దైవ చట్టమున అతిక్రమించిన తర్వాత ఈ లక్షణము తన హక్కును పొందును. దీని కొరకు మొదట దైవ చట్టము యుండుట

అనివార్యము. దైవ చట్టమును వ్యతిరేకించి పాపము ఏర్పడవలెను. అప్పుడు ఈ లక్షణము ప్రత్యక్షమై తన పని తాను చేయును. స్వచ్ఛమైన విశ్వాసము యున్నచో విశ్వాసము కోరునదేమనగా తన విశ్వాస స్థితులను చక్కదిద్దుకొని, అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుటకు సాధ్యమైనంత వరకు ప్రయత్నము చేయవలెను. మానవ బలహీనత వలన పాపము జరిగినను అల్లాహ్ తాలా కరుణ దానిని బహిర్గతము కానివ్వదు. ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి. హెచ్చరికలో ఎలాంటి వాగ్దానము యుండదు. అల్లాహ్ తాలా తన పవిత్రత వలన నేరస్తున్ని శిక్షించు విషయము మాత్రమే యుండును. కొన్ని సందర్భాలలో ఈ అవసరమును తన సువార్తవాణి గ్రహీతలకు కూడ తెలుపును. అనంతరం నేరస్థుడైన ఆ వ్యక్తి పశ్చత్తాపము, క్షమాపణ, రోదన, విలాపనతో ఆ అవసరమును పూర్తి చేయగా దైవ కరుణ అనునది ప్రకోపమును నిలిపివేయును. కొన్ని సార్లు వార్త కూడ అందును, శిక్ష కూడ పడును, దైవ నిర్ణయమగును, కాని ఒక వ్యక్తి గురించి నిర్ణయము వెలువడినదో పశ్చత్తాపము పడుచున్నచో, క్షమాపణ కోరుచున్నచో శిక్ష నుండి కూడ తప్పుకోవచ్చును. ఈ విధముగా కరుణ భావము ప్రకోప భావమును అధిగమించును. ఈ ప్రకోపమును తనలో దాచి పెట్టుకొనును, దానిని కనిపించకుండా చేయును, అల్లాహ్ తాలా క్షమించును. ఈ సూక్తికి **అజాబీ ఉసీబు బిహీ మన్ అషా వరహ్మతీ వసిఅత్ కుల్ల షై** (అల్ ఆరాఫ్: 156) ఈ భావమే గలదు. **రహ్మతీ సబకత్ ఘజబీ** నా కరుణ ప్రకోపమును జయించెనని అల్లాహ్ తాలా నుడివెను. నేరస్తులను కూడ అల్లాహ్ తాలా వారి పశ్చత్తాపము, క్షమాపణ వలన క్షమించివేయును. చాలా హద్దులు దాటిన వారి కొరకు శిక్ష విధించబడును. వారిని కూడ క్షమించును. శిక్ష అనివార్యమైన నేరస్తులు కూడ విలపించినప్పుడు అల్లాహ్ తాలా క్షమించును. నేను చెప్పినట్లు వాస్తవానికి కొందరి శిక్ష గురించి తమ సత్పురుషులకు వార్త కూడ అల్లాహ్ తాలా అందించును. అయినను నేరస్తుని విలాపన, రోధన, ఏడ్పు, ఆవేదన, క్షమాపణ యాచన అల్లాహ్ తాలా కరుణను ఆకర్షించును. దైవ చట్టమును ఉల్లఘించి, అనంతరం రోధించి, దైవ కరుణను ఆశించుట ఒక విశ్వాసికి తగదు. విశ్వాసుల గురించి మరో ఉదాహరణ గలదు. ఆ రెండవ ఉదాహరణ కర్మల నిబంధనలతో కూడినది. అతని వాగ్దానము సత్కార్యములు చేయు, నిష్టాపరతను అవలంభించు వారితో ప్రత్యేకించబడినది. అందుకే అల్లాహ్ తాలా ఇట్లు నుడివెను. **ఇన్న రహ్మతల్లాహి ఖరీబుమ్ మినల్ ముహ్సినీన్** (అల్ ఆరాఫ్ : 56) అనగా అల్లాహ్ తాలా కరుణ ఉపకారులకు సమీపములోనే గలదు. ముహ్సిన్ అనగా ఇతరులతో మంచిగా వ్యవహరించువారు, నిష్టాపరతను అవలంభించువారు, విద్యావంతులు, అల్లాహ్ తాలా తరపున అందిన అన్ని షరతులను పాటించువారు, అల్లాహ్ తాలా దుఆలను ఆమోదించుట అతని ప్రత్యేక కరుణయే.

దుఆలు ఆమోదింపబడాలంటే ఉపకారి కావలెను. ఉపకారి ఈ అర్థములను తమ ముందుంచుకొనుంటూ ఉపకారి అగుట తప్పనిసరి. ఇది ఏదో సాధారణ విషయము కాదు. సామాన్య సత్కార్యములు చేసి మానవుడు ఉపకారి కాలేడు. ఈ స్థాయిని పొందుటకు తమ కర్మలను గొప్ప ప్రమాణములకు చేర్చుట అనివార్యము. ప్రతి సత్కార్యము చేయుచున్నప్పుడు తాను అల్లాహ్ తాలాను చూచుచున్నానని భావించు వ్యక్తే విశ్వాసి. ఈ విషయమును గుర్తుంచుకోవలెను. లేదా కనీసం అల్లాహ్ తాలా నన్ను చూచుచున్నాడని గమనించవలెను. మన దుఆలు కూడ ఆమోదించబడవలెనని, మనము కూడ అల్లాహ్ తాలా కరుణకు వారసులము కావలెనని మనలోని చాలా మంది కోరుదురు. కాని దానిని పొందుటకు ఈ స్థాయిని సాధించుటకు కృషి చేయము. ఒక విశ్వాసి వలె మనలోని చాలా మంది వరుసగా ఇందుకు ప్రయత్నించరు. అల్లాహ్ తాలా కరుణ దశకం నుండి వచ్చినామని

మనము సంతోష పడుదుము. కాని ఈ కరుణను పొందుటకు మనము ఏ ప్రయత్నము చేయవలెనో ఆలోచించము.

ఈ కరుణను ఆకర్షించుటకు మనము కృషి చేయవలసిన అవసరమున్నది, ప్రయత్నము చేయవలెను. తాత్కాలికముగా, కొద్ది సమయము కొరకు మనలను శిక్ష నుండి తప్పించకుండా, సమయము గడిచిన తర్వాత మనము మరల మొదటి స్థితికి చేరుట కాక అది సదా మనతో యుండవలెను. ఈ కరుణ అను ఒక్క పదములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మన జీవిత ప్రణాళిక నిధిని అందించిరి. అనగా రమజాన్ మొదటి పది రోజులలో ఈ కరుణను అన్వేషించుము. అనంతరం దీనిని మన జీవిత భాగము చేసుకొందుమని ప్రతిజ్ఞ చేయుము. ఒక విశ్వాసికి పది రోజుల శిక్షణ తర్వాత మార్గమును చూపును. కాని తన కార్యములో నిమగ్నమైన షైతాన్ అనుక్షణం మనతో యున్నది. తప్పుదారి పట్టించుటలో నిమగ్నమైయున్నది. సత్కార్యముల నుండి దూరముంచుటలో నిమగ్నమైయున్నది. అందుకే కరుణను పొందిన తర్వాత దానిపై స్థిరముగా యుండుటకు అల్లాహ్ తాలా సహాయము అవసరముండును. ఎందుకనగా అల్లాహ్ తాలా మానవున్ని పుట్టించి అతనితో విడిపోలేదు. అతడు మానవుని సృష్టికర్త అయినట్లే అతని అంతర్గత, బహిర్గత శక్తులను పుట్టించినట్లే అతడు మానవున్ని పోషించువాడు కూడ. అల్లాహ్ తాలా పేరు ఖయ్యూమ్ కూడ. అనగా తన సహాయముతో ప్రాణులను పోషించును. మానవుడు అల్లాహ్ తాలా పుట్టుకతో పుట్టినందుకు తన పుట్టుక రూపమును అల్లాహ్ తాలా పోషణకు విరుద్ధముగా మార్చుకోకుండా జాగ్రత్త పడుట తప్పనిసరి.

మానవునికి సహజ అవసరము కొరకు క్షమాపణ ఆదేశము గలదు. చెడిపోకుండా యుండుటకు, అల్లాహ్ తాలా పోషణ నుండి భాగము పొందుటకు, తమ ఆధ్యాత్మిక స్థితులను సదా స్థిరముగా యుంచుకొనుటకు క్షమాపణ కోరవలెనని అల్లాహ్ తాలా ఆదేశించెను. రమజాన్‌లో క్షమాపణ గురించి మనకు సూచించబడినదనగా క్షమాపణ కోరుము, అతని కరుణ నుండి శాశ్వత భాగము పొందగోరినచో అల్లాహ్ తాలా క్షమాపణను యాచించుమని అర్థము. ఈ రోజులలో అల్లాహ్ తాలా తమ దాసులను ప్రత్యేకముగా కరుణించును. అతని కరుణ రెండు రకములుగా కొనసాగును. ఒకటి సామాన్య శుభము. దీని నుండి విశ్వాసులు, అవిశ్వాసులు అందరు భాగము పొందుదురు. మరొకటి ప్రత్యేక శుభము ఇది ఉపాకరులకు ప్రత్యేకం. ఉపకారులతో ప్రత్యేకించంబడిన దీని నుండి కూడ మనము భాగము పొందువారము కావలెను. ఒక విశ్వాసి సత్కార్యములను అవలంభించుటకు శక్తిని అల్లాహ్ తాలాతో కోరిన విధముగనే క్షమాపణతో అల్లాహ్ తాలా కాంతి నుండి కాంతి పొందుటకు కూడ కృషి చేయవలెను. ఎన్నడు అల్లాహ్ తాలా కాంతి నుండి దూరమై అంధకారములలో విహరించకుండా యుండుటకు అల్లాహ్ తాలా శక్తి నుండి శక్తి పొందవలెను. లేదా అల్లాహ్ తాలా శుభము నుండి దూరమై షైతాన్ ఒడిలో పడి పోకూడదు. ఎందుకనగా అల్లాహ్ తాలా శక్తి తోడు లేనిచో షైతాన్ దాడులు చాలా తీవ్రమైనవి. అది వెంటనే వశపరచుకొనును. మానవుడు అల్లాహ్ తాలాతో శక్తి పొందుచూ షైతాన్ నుండి దూరముండుటకు క్షమాపణ కోరుట తప్పనిసరి.

ఇట్లనిరి. మానవుడు సహజముగా బలహీనుడు. ఈ బలహీనత నుండి దూరముండుటకు, అల్లాహ్ తాలా శక్తితో శక్తి పొందుటకు క్షమాపణ కోరుట తప్పనిసరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మానవుడు తన సత్కార్యములపై నిలుచుటకు, అల్లాహ్ తాలా శుభములు, కరుణలను తనపై సదా నిలుపుకొనుటకు, అల్లాహ్ తాలా సహాయము అవసరముండును. ఇది లేనిదే మనము ఏమి చేయలేము. అల్లాహ్ తాలా తన పేరు ఖయ్యూమ్ లని పెట్టుకొని ఇటువైపు మన దృష్టి సారించెను. అతని లక్షణము ఏమనగా సత్కార్యములను

కొనసాగించుటకు, అల్లాహ్ తాలా కరుణ, క్షమాపణ నుండి సదా భాగము పొందుటకు అల్లాహ్ తాలా సహాయము అవసరముండును. మీరు సదా దేనినైనా కొనసాగించాలని కోరినచో మీకు ఎట్టి పరిస్థితులలోనైనా నా సహాయము అవసరమున్నది, మీరు నా వైపు రాగలరని అల్లాహ్ తాలా ఖయ్యూమ్ లక్షణమే సూచించుచున్నది. ఎల్లప్పుడు స్థిరముగా యుండు వాడైన అల్లాహ్ తాలా ఈ ఆసరాను వీడకుమని సూచించెను. సదా స్థిరముగా యుండు, స్థిరముగా యుంచు వాడైన అల్లాహ్ తాలా అన్నిటి కంటే గట్టి ఆసరా.

చివరి దశకం నరకము నుండి మోక్షము పొందునదని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. మానవుడు అల్లాహ్ క్షమాపణ దుప్పటి ధరించినప్పుడు, అతని క్షమాపణ నుండి కాంతిని పొంది దానిపై స్థిరముగా యున్నచో, అతని కాంతి నుండి భాగము పొంది, అతని శక్తి నుండి శక్తి పొందినప్పుడు సహజముగానే అతని సామీప్యము పొందినవాడగును. ప్రతిఫలము ఇవ్వకుండా అల్లాహ్ తాలా ఎవరిని వదులడు. మహా దయాళువు, గొప్ప వరప్రదాత. స్వర్గము, నరకము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పంక్తిని ప్రవేశపెట్టెదను. వారు అలైహిస్సలాం ఇట్లు ఉపదేశించిరి. ధర్మ ముఖ్య ఉద్దేశము ఏమిటి ? అల్లాహ్ తాలా ఉనికి, అతని సంపూర్ణ లక్షణములపై విశ్వాసము పొంది ఇహలోక కోరికల నుండి విముక్తి పొంది అల్లాహ్ తాలాతో స్వంత ప్రేమ పొందుటయే. పరలోకములో వివిధ రూపములలో ప్రత్యక్షమగు అతడే స్వర్గము. నిజమైన దేవుని గురించి తెలియకపోవడం, అతనితో నిజమైన ప్రేమ కలిగియుండక పోవడమే వాస్తవానికి నరకము. అది పరలోకములో వివిధ, విభిన్న రూపములలో ప్రత్యక్షమగును.

రమజాన్ మరియు లైలతుల్ ఖద్ర్ (గొప్ప రాత్రి) పరస్పరము విడదీయరానివి. అల్లాహ్ తాలా అతని ప్రవక్త ఆదేశములు నిబంధనలతో కూడి యుండునని నేను మొదట్లోనే చెప్పినాను. మానవుని విశ్వాసములో బలహీనత యున్నచో, ఇతరుల హక్కులను హరించుచున్న స్థితిలో కూడ నేను లైలతుల్ ఖద్ర్‌ను వీక్షించినానని అతడు అన్నచో దుఆ ప్రత్యేక స్థితి అతనిలో ఏర్పడి తనలోని పూర్తిగా విప్లవము సృష్టించిచో నిజముగనే అతనికి అల్లాహ్ తాలా తన శుభము, కరుణ ప్రసాదించెను. ఇప్పుడు అల్లాహ్ తాలా ఆదేశములపై స్థిరముగా నిలుచుచు వాటిని పాటించుటను అది కోరును. వారు చెప్పిన ప్రకారము ఈ స్థితి ఏర్పడినచో అతను లైలతుల్ ఖద్ర్‌గా భావించినది మానసిక మోసము కావచ్చును. విశ్వాసము కూడ పూర్తి కావలెను, ఆత్మ పరిశీలన కూడ చేసుకోవలెను.

ఈ విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు తెలిపినారు. లైలతుల్ ఖద్ర్ ఒక ప్రత్యేక రాత్రి కాదు. లైలతుల్ ఖద్ర్ మూడు రకాలుగా యుండును. రమజాన్‌లో వచ్చు రాత్రి ఒకటి. సందేశహరుని కాలము మరొకటి. ఒక మానవుడు పవిత్రునిగా మారి, ప్రాపంచిక మొత్తం మలినముల నుండి పవిత్రుడిగా అయి, విశ్వాసముపై గట్టిగా నిలిచి, తన ఆత్మ పరిశీలన చేసుకొంటూ సర్వ దుష్కార్యముల నుండి దూరమైనప్పుడ మూడవ లైలతుల్ ఖద్ర్. మనకు ఇది లభించినచో, మనము కేవలము అల్లాహ్ తాలా కొరకే అయినచో, అతని ఆదేశములను పాటించువారమైనచో, తమ ప్రార్థన ప్రమాణములను పెంచినవారమైనచో అల్లాహ్ తాలా పొందవలెనని ఆదేశించిన ఉద్దేశము ఇదే. మనము ఈ స్థాయిని పొందినచో లేదా దీనిని మనము చేసినచో ప్రతి పగలు, ప్రతి రాత్రి మన కొరకు దుఆ ఆమోద ఘడియగా మారును. మనము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికున్ని విశ్వసించేవారమైనందున మన ప్రతి వచనము, కార్యము అల్లాహ్ తాలా ప్రీతి కొరకే అగు స్థాయికి చేరేంత విప్లవము మన స్థితులలో ఏర్పరచుకోవలసిన అవసరముంది. మనము మన ఆత్మ పరిశీలన చేసుకొనుచు జీవితమును గడిపేవారము కావలెను. రమజాన్ శుభములు సదా మనలో నిలిచియుండవలెను.

మనలోని అధికులు ఈ లైలతుల్ ఖద్ర్‌ను పొందువారిగా అల్లాహ్ చేయుగాక! ఇది దుఆ ఆమోదమునకు ప్రత్యేక సందర్భము. ఇది చివరి రోజులలో వచ్చును. దీనిని పొందుట మనలను సత్కార్యములను పాటించు, నిష్టాపరతపై నడిపించునది అగునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. మన గత పాపములన్నియు కూడ క్షమించబడును గాక! ముమ్ముందు కూడ పాపముల నుండి దూరముండు శక్తి అల్లాహ్ తాలా మనలో పుట్టించుగాక! (ఆమీన్) ✪ ✪ ✪ ✪ ✪